క్లుప్తంగా

లేబర్ కార్డు సరిచూసుకోండి



లేబర్ కార్డుల రీవెరిఫికేషన్ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, తదితరులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులంతా తమ లేబర్ కార్డులు సరిచూసుకోవాలని వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. వైరాలోని 2 వ వార్డులో బుధవారం లేబర్‌కార్డు రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆయనస్థానిక వార్డు కౌన్సిలర్ బత్తుల గీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేబర్‌కార్డులను అప్‌డేట్ చేయించుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు పొందుతారని, దీని ద్వారా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

వైరా: వైరా మున్సిపాలిటీ 2వ వార్డులో గల శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న దసరా దేవీ నవ రాత్రి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత, తిరుపతి శ్రీను, వల్లపు కొండలు, తిరుపతిరావు, వెంకట్రావు, శ్రీను, రాములు, కృష్ణ, రాము, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రిలే దీక్షల ఫలితమే దళితబంధు

సత్తుపల్లిరూరల్: నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే రిలే దీక్షల కృషి ఫలితంగానే సత్తుపల్లి నియోజకవర్గానికి దళితబంధు పథకం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకుడు గోళ్లమూడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో మందా కృష్ణ మాదిగ ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలో చేసిన రిలే దీక్షల ఫలితంగానే.. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటుగా మధిరలోని బోనకల్ మండలానికి దళిత బంధు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు గొల్లమందల ముత్తారావు, పరిగడుపు లక్ష్మణ్, జనపాటి అశోక్, రాంబాబు, రాఘవ పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు..

బోనకల్: తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమి లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరావు విమర్శించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం దళిత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన అనేక వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున దళితబంధు ప్రకటించి ఎలా అమలు చేస్తాడో కేసీఆర్ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోటేశ్వరావు, నాగేశ్వరరావు, గోపాల్‌రావు, ప్రభాకర్‌రావు, సౌభాగ్యం, సునీత, తాళ్లూరి బాబు పాల్గొన్నారు.

బీఎస్‌పీ అభ్యర్థికి స్వాగతం

వైరా: బహుజన సమాజ్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపికైన బానోత్ రాంబాబు నాయక్‌కు బుధవారం వైరాలో ఘన స్వాగతం పలికారు. అభ్యర్థిగా ఎంపికైన తర్వాత ఆయన వైరాలో భారీ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైరా రింగ్ రోడ్డు వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. బీఎస్‌పీని ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు బానోత్ రజని, స్వేరోస్ నారపోగు ఉదయ్, కంచెపోగు నరసింహారావు, యంగల నరేష్, బక్కా వెంకటేశ్వర్లు, రవి, నిర్మల, లలిత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని కొంత మంది వ్యక్తులు శ్మశాన వాటిక స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంటి నంబర్ పొందారంటూ.. ఒకటవ వార్డుకు చెందిన వ్యక్తులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఒకటవ వార్డు వైరా రిజర్వాయర్ సమీపంలో బ్రహ్మం గారి మఠం సమాధులను కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, దశాబ్దాల కాలంగా బ్రహ్మం గారి మఠంగా ఉన్న స్థలాన్ని మున్సిపాలిటీలోని కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆందోళనలో తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు దీనిపై మాట్లాడుతూ.. విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్లు ఉంటే రద్దు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

తెగులు.. దిగులు !

- పంట నష్టపోతున్న రైతులు
- మిర్చి, పత్తి, వరికి వైరస్
- ఆందోళనలో రైతులు



పచ్చదోమ సోకిన పత్తి..



తెల్లదోమ సోకిన పత్తి



వైరస్ సోకిన మిరప పంట

అధిక పెట్టుబడులు పెట్టి వాణిజ్య పంటలను సాగు చేస్తున్న రైతులకు పంటలను తెగుళ్ల పట్టి పీడిస్తుండంతో ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి సాగు చేసుకొన్న పంటలకు పూత, కాత వచ్చే సమయంలో పలు రకాల వైరస్‌లు సోకడంతో అనేక మందులు వాడి పెట్టుబడులు ఎక్కువై దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఏన్కూరు: మండలంలో ఖరీఫ్‌లో పత్తి 10 వేల 400 ఎకరాలు, మిరప 9,800 ఎకరాలు, వరి 4,900 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం పత్తి పూత, కాయ దశలో ఉన్న ఈ తరుణంలో.. పత్తికి పచ్చదోమ, తెల్లదోమ పట్టి పీడిస్తుంది. మిరపలో కూడ తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉండడంతో జెమిని వైరస్ సోకుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జెమిని వైరస్ సోకితే నివారణకు మందులు వాడిన పని చేయవని వైరస్ సోకిన మొక్కలను రైతులు పీకుతు కంటితడి పెట్టుకుంటున్నారు.

ఆందోళనలో రైతులు..

ఎండు తెగులు, తెగుళ్ల బెడద, ఆకుముడత, లార్వా తదితర వైరస్‌ల పలు రకాల పంటలకు సోకడంతో.. రైతులు ఏ మందు పిచికారీ చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఈ వైరస్‌ల కారణంగా పంటలు ఆకులు తెల్లటిచారులుగా మారతాయి. దీంతో దిగుబడులు తగ్గి పెట్టుబడులు రావేమోనని రైతులు ఆవేదన పడుతున్నారు. మండలంలో పత్తి, మిరప, వరి సాగు ఎక్కువగా ఉంటుంది. వైరస్‌ల నివారణకు అనేక మందులు తీసుకొచ్చి పంటలకు పిచికారీ చేయడంతో పెట్టుబడులు ఎక్కువ అవుతున్నాయని రైతులు దిగాలు పడుతున్నారు.

నివారణకు చర్యలు..

- రైతులు వ్యవసాయాధికారుల సూచనలు మేరకు పంటలకు ఈ మందులు వాడితే తెగుళ్ల నుంచి పంటను రక్షించుకోవచ్చు.
- పత్తిలో పచ్చదోమ నివారణకు ఎపిఫేట్ ఒకటి పాయింట్ ఐదు గ్రాములు లీటర్ నీటికి బుప్రొఫిజన్0.9 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- తెల్లదొమ నివారణకు ఎకరానికి 10 పసుపురంగు జిగురు అట్టలు అమర్చుకున్నచో ఒకసారి పురుగుమందు ఖర్చు తగ్గుతుంది. డైఫిన్‌త్యురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారీ చేయాలి. లేదా స్పైరోమెసిపెన్ 1 ఎంఎల్ 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- మిరపలో తెల్లదోమ ఎక్కువ ఉండడం వలన జెమిని వైరస్ వస్తుంది. నివారణకు పంటలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. వైరస్ సోకిన మొక్కలను పీకి దూరంగా పడేయాలి. సిఫారసు మేరకు రసాయనిక ఎరువుల వాడాలి.
- తెల్లదోమ నివారణకు పసుపురంగు జిగురు అట్టలు ఎకరానికి 15 నుంచి 20 పెట్టాలి. వేప నూనే 1,500 పీపీయం.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఎండుతెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడిని రెండు నుంచి నాలుగు కేజీలు తీసుకొని 100 కిలోల పశువుల పేడలో కలిపి మాగపెట్టిన తరువాత మొక్కలకు దగ్గరగా వేసుకోవాలి. లేదా కాపర్‌ఆక్సిక్లోరైడ్ లీటర్ నీటికి 3 గ్రాములు కలిపి మొక్కల వేరు తడిచే విధంగా నీళ్లు పోయాలి.
- వరిలో ప్రస్తుతం ఆకుముడత ఎక్కువ వస్తుంది. దీని నివారణకు క్లోరాంత్రినిలిప్రోలు 60 ఎంఎల్ /ఏసీ, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు /ఏసీను పిచికారీ చేయాలి.

ఆకుముడత పట్టి పీడిస్తుంది..



ఎడు ఎకరాల్లో వరిసాగు చేశాను. పెట్టుబడులు రూ.2.50 లక్షలు అయ్యాయి. వరికి తెగుళ్లు పట్టి పీడిస్తుంది. ఆకుముడత పురుగు, కాండము తొలిచే పురుగు సోకింది. దీంతో దిగుబడులు తగ్గి.. కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

– భట్టి హనుమంతురెడ్డి, రైతు, ఆరికాయలపాడు

నివారణకు మందులు వాడాలి..



మండలంలో అన్ని గ్రామాల్లో పత్తి, మిరప, వరి పంటలకు వైరస్‌లు సోకాయి. రైతులు తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారులు సూచనలు మేరకు మందులు వాడాలి. మిరపకు జెమిని వైరస్ సోకితే మొక్కలను పీకి దూరంగా పడేయాలి.

– బాలకృష్ణ, ఏఈఓ, బురదరాఘవాపురం

తెలంగాణలో క్రీడా సౌకర్యాలు మెరుగు



కొణిజర్ల: సర్పంచ్‌లకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

సత్తుపల్లి/కొణిజర్ల: తెలంగాణలో క్రీడా సౌకర్యాలు మెరుగు అయ్యాయని సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములునాయక్ తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాంగణంలో ప్రభుత్వం నుంచి వచ్చిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పట్టణంలోని వార్డు కౌన్సిలర్లకు బుధవారం ఎమ్మెల్యే వెంకటవీరయ్య అందించారు. అదే విధంగా కొణిజర్లలో.. ఎమ్మెల్యే రాములునాయక్ అందించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దానిలో భాగంగా ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. క్రీడా ప్రాంగణానికి అవసరైన వాలీబాల్, క్రికెట్ కిట్లు, 12 రకాల క్రీడా సామగ్రిని ప్రభుత్వం మంజూరు చేసిందని, వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రఫీ, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, అద్దంకి అనీల్, నరుకుళ్ల శ్రీనివాసరావు, ఎస్‌కె ఛాంద్‌పాషా, అప్పారావు, రఘు, ప్రవీణ్, అబ్దుల్లా, ఆనంద్, ఎంపీటీసీ సభ్యురాలు స్వర్ణలత, జెడ్పీటీసీ కవిత, ఎంపీడీఓ మహాలక్ష్మి, తహసీల్దార్ యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు



పెనుబల్లి: ఇండ్ల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి: మండలంలో గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం ఆయన వీయంబంజర్, బయ్యన్నగూడెం, కుప్పెనకుంట్ల, కారాయిగూడెం, మర్లకుంట తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు, పూర్తైన సీసీ రోడ్లకు ప్రారంభోత్సవాలు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, సురేష్‌బాబు, భుక్యా పంతులీ, తేజావత్ తావునాయక్, గిరిజాపతిరావు, ప్రసాద్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరుకు చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వార్డు సభ్యులు జక్కుల చంద్రమ్మ, జయలయ్య, కుర్నవల్లి జమలయ్యలతో పాటు పలు కుటుంబాలను ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జీనుగు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంజరలో ఉచిత వైద్య శిబిరం



ఎర్రుపాలెం: వైద్య పరీక్షలు చేస్తున్న పుష్పలత

ఎర్రుపాలెం: మండలంలోని బంజర గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరం, జలుబు, దగ్గు, షుగర్, బీపీ తదితర వ్యాధులతో బాధపడుతున్న 83 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగా, హెచ్‌ఈఓ సదాశివరావు, సూపర్ వైజర్లు జె.వెంకటేశ్వరరావు, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, సెక్రటరీ నరసింహ, కుమారి పాల్గొన్నారు.

వైఎస్‌పురంలో పశువైద్య శిబిరం..

కల్లూరురూరల్: మండలంలోని యజ్ఞ నారాయణపురంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతమైంది. పశు వైద్యాధికారి డాక్టర్ మమత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ రావి సూర్యనారాయణ ప్రారంభించారు. 22 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 33 దూడలకు నట్టల నివారణ మందులు, మడు గేదెలకు సాధారణ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ టి.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వీఎల్‌ఓ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, విజయకుమార్, వెంకటేశ్వర్లు, అప్పారావు, శివకృష్ణ, రమేష్, మాధవి, హనుమంతరావు, నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ వైద్యసేవలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ హుస్సేన్, సురేష్, ఐఈఆర్పీలు కేవీఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, భవిత కేంద్రం సంరక్షురాలు లలితకుమారి పాల్గొన్నారు.

హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్

ముదిగొండ: భారత వ్యవసాయ యుగ కర్త, హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దినేని రమేష్ అన్నారు. బుధవారం ముదిగొండలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ కందుల భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుసోత్తం, వైస్ ఎంపీపీ దామోదర్, మండల కార్యదర్శి భద్రయ్య, రైతు సంఘం నాయకులు వెంకన్న, పుల్లయ్య, రమేష్, బట్టు రాజు, హనుమంతరావు, హరిబాబు, అశోక్, నాగరాజు, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

మరోమారు ఆశీర్వదించండి

సత్తుపల్లిటౌన్: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసే ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. పట్టణంలోని వెంగళరావునగర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాయమాటలు చెప్పేవారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సింగరేణి బాంబ్‌బ్లాస్టింగ్‌ల వల్ల దెబ్బతిన్న ఇళ్లకు ఆర్‌అండ్‌బీ శాఖతో గురువారం నుంచి మరమ్మతులు చేస్తారని తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగలక్ష్మి, రాఘవేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ యోగీశ్వరరావుకు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థినులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని ఎస్టీ బాలికల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం విద్యార్థినులు సత్తుపల్లి రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ యోగీశ్వరరావుకు వినతిపత్రం అందించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, మెనూ సక్రమంగా అమలు చేయాలని, హాస్టల్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని, వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థినులు అహల్య, సుస్మిత, అంజలి, కావ్య, భవాని, సింధు, బిందు, రాజేశ్వరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

కొణిజర్ల: ప్రజా సంక్షేమం అమలు కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బానోత్ బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం సాయంత్రం కొణిజర్లలో సోనియమ్మ సారె పేరుతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

బతుకమ్మ చీరలు పంపిణీ



చింతకాని: మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, తదితరులు

బోనకల్/ముదిగొండ/చింతకాని: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం బోనకల్ మండలంలో బతుకమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. అదే విధంగా చింతకాని మండలంలో, ముదిగొండ రైతువేదికలో కమల్‌రాజ్‌తో పాటుగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. పలు సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం బతుకమ్మ కానుకగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీలు కోపూరి పూర్ణయ్య, సామినేని హరిప్రసాద్, కంకణాల సౌభాగ్యం, ఎంపీడీఓ అశోక్, తహసీల్దార్లు రమేష్, పున్నం చందర్, వైస్ ఎంపీపీలు గురిజాల హనుమంతురావు, మంకెన దామోదర్, రమేష్, జెడ్పీటీసీలు పర్సగాని తిరుపతి కిషోర్, పసుపులేటి దుర్గ, సర్పంచ్ మందరపు లక్ష్మి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, నాయకులు బత్తుల వీరారెడ్డి, గడ్డం వెంకట్‌గౌడ్, తోట ధర్మ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..

సత్తుపల్లిరూరల్/కల్లూరురూరల్: సత్తుపల్లి మండలంలోని సదాశివునిపాలెం గ్రామంలో సర్పంచ్ తుంబూరు సరస్వతి పంపిణీ చేశారు. అదే విధంగా కల్లూరు రూరల్ మండలంలోని బతుకమ్మ చీరలను ఐకేపీ కార్యాలయంలో ఆర్ఐ అన్వర్, ఐకేపీ ఏపీఎం వెంకటరామారావు ఆధ్వర్యంలో బుధవారం 33 రేషన్ షాపులకు అందించారు. ఈ కార్యక్రమాలల్లో ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, తుంబూరు దామోదర్‌రెడ్డి, గ్రామ దీపికలు పద్మ, సరోజిని, రవి, డీలర్ నాగలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ ఉపేందర్, రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సింగిసాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి 11 శాతం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తలూరి ప్రసాద్

సత్తుపల్లి: మధ్యంతర భృతి (ఐఆర్) 11 శాతం ఇవ్వాలని టీఎస్ పీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు చిత్తలూరి ప్రసాద్ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండల శాఖ అధ్యక్షుడు వేము రత్నాకర్ అధ్యక్షతన పాత యూపీఎస్ స్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురి చేసిందన్నారు. జాప్యం చేయకుండా ప్రభుత్వం మధ్యంతర భృతిపై పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపర్తి ప్రసాద్, సీనియర్ నాయకులు రవిచంద్ర, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాడిని ఖండించాలి



మధిరలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మధిర: ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులపై మంగళవారం బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు కోరారు. బీఆర్ఎస్ దాడికి నిరసనగా బుధవారం మధిర పట్టణంలోని వైఎస్సార్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ ప్రబారి జలగం రంజిత్, నాయకులు స్వర్ణ, వేణుగోపాల్ రెడ్డి, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, అప్పారావు, ముక్కపాటి శ్రీనివాసరావు, కృష్ణారావు, మర్సకట్ల స్వర్ణాకర్, కోటేశ్వరరావు, సికిందర్, రాము పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

వైరా: వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బుధవారం వైరాలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్రం రైతులకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు చలపతిరావు, సమత, అంజయ్య, నాగేశ్వరరావు, సుధాకర్, జమాల్, కృష్ణవేణి, పురుషోత్తం, రామకృష్ణ, మధు, బాబు, నరసింహారావు, కృష్ణ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

కారేపల్లి: బోడేపూడి ట్రస్టు ఆధ్వర్యంలో బోడేపూడి రాజా కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నిరుపేదలకు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దీంతో పాటు, వెంకిట్యాతండా గ్రామంలో ఇటీవల చీమలపాడు గ్యాస్ సిలండర్ ఘటనలో కాలుకోల్పోయిన అంగోతు రవికుమార్‌కు నిత్యావసరాలతో పాటు ఆర్థిక సాయం చేశారు. అనంతరం కారేపల్లిలో యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి కృష్ణ, షరీఫ్ రంగా, హరీష్, రాయల శ్రీను, ఆదెర్ల రాములు, జూపల్లి సరోజ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు పుల్లయ్య మృతి

చింతకాని: మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పొసంగులపాటి పుల్లయ్య (88) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. పుల్లయ్య మృతదేహాన్ని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించి మృతుని కుటుంబసభ్యులకు సంతాపాన్ని తెలిపారు.

శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళి

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ నాయకులు శివబాబు సోదరుడు, ఉపసర్పంచ్ బొడ్డు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో బుధవారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, శ్రీరాంప్రసాద్, నాయకులు హరికృష్ణారెడ్డి, శంకర్‌రావు, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, పెద్దిరాజు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె



సత్తుపల్లి తపాలాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్/ఎర్రుపాలెం: తమ న్యాయపరమైన కోర్కెలను కేంద్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి తపాలా ఉద్యోగులు పోస్టాఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో తపాలా సేవలు నిలిచిపోయాయి. బుధవారం సత్తుపల్లి తపాలాశాఖ కార్యాలయం ఎదుట, ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు, ఎర్రుపాలెం, రేమిడిచర్ల , కంద్రిక, జమలాపురం, తదితర గ్రామాల్లోని పోస్టల్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు, గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ బ్రాంచ్ సెక్రటరీ బి.కృష్ణప్రసాద్, ఎన్‌యూజీడీఎస్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాసరావు, సంఘాల బాధ్యులు ఎస్‌కె జానీ, కె.వెంకటేశ్వరరావు, మహేష్, గౌస్ భాష, చంద్రశేఖర్, మౌనిక, హారిక, స్వాతి, శీలం కృష్ణారెడ్డి, కేతేపల్లి పిచ్చియ్య, ఎస్‌కే షంషుద్దీన్, నరేష్, వెంకటేశ్వరరావు, శశిభూషణ్‌రెడ్డి, వెంకయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు

పెనుబల్లి: సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా నేటి నుంచి కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు కోరారు. బుధవారం పెనుబల్లి మండలంలోని మండాలపాడులో ఆ పార్టీ నాయకుడు పిల్లి నవజీవన్ గృహంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుధాకర్, విజయ్‌బాబులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా తల్లాడ మండలం పినపాక నుంచి.. సత్తుపల్లిలోని గంగారం వరకు పదిరోజులు నిర్వహించే పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి, మల్సూరి సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, కిరణ్, నిమ్మల సురేష్, లోకేష్, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కల్యాణపు వెంకటేశ్వరరావు, మందపాటి ముత్తారెడ్డి, రవీందర్‌రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, ఉడతనేని అప్పారావు, వంగా దామోదర్‌రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.